జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 18 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

- 66 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం
- నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగంగా కొనసాగిస్తోంది కూటమి ప్రభుత్వం
- మొత్తం 66 కమిటీలకు నూతన ఛైర్మన్లను నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- జనసేన పార్టీకి 9 ఎఎంసీలలో ఛైర్మన్ పదవులు, బీజేపీకి 4 ఎఎంసీలలో అవకాశం
- మిగిలిన ఛైర్మన్ పదవులను ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నాయకులు భర్తీ

రైతులకు కొత్త నేతలు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పాలన బాధ్యతలు చేపట్టిన తరువాత, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగంగా కొనసాగిస్తోంది. తాజాగా రాష్ట్ర వ్యవసాయ రంగానికి మరింత బలాన్నివ్వాలన్న లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ మార్కెట్ వ్యవస్థలో కీలకమైన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు సంబంధించి కీలకంగా వ్యవహరించే ఛైర్మన్ పదవులను ఖరారు చేసింది. మొత్తం 66 కమిటీలకు నూతన ఛైర్మన్లను నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నియామకాల్లో రాజకీయ సమతుల్యతతో పాటు సామాజిక న్యాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ పదవుల ద్వారా వివిధ వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు పెద్ద ఎత్తున ప్రాతినిధ్యం కల్పించారు. 66 ఎఎంసీలలో ఛైర్మన్ పదవులను కూటమిలోని మూడు పార్టీలు పంచుకున్నాయి. జనసేన పార్టీకి 9 ఎఎంసీలలో ఛైర్మన్ పదవులు లభించగా, బీజేపీకి 4 ఎఎంసీలలో అవకాశం దక్కింది. మిగిలిన ఛైర్మన్ పదవులను ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నాయకులు భర్తీ చేశారు. ఈ విధంగా కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం - మిగతా3లో

ఎన్నికల 'పవర్ ప్లే'.. ఉచితం అంటూ బీహారీలకు నితీశ్ బంపరాఫర్!

- ఓటర్లను ఆకర్షించేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షం.. ప్రజలకు వరాలు
- బీహార్‌లో 125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులు వస్తే డబ్బులు చెల్లించాల్సి అవసరం లేదని ఆఫర్
- వచ్చే నెల నుంచే ఇది అమలులోకి

బనకచర్లపై జగన్ మాటలను

చరిత్ర క్షమించదు

- మంత్రి పయ్యావుల కేశవ్
- మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు
- కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం
- వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది

రాయలసీమను రతనాల సీమగా మార్చే

బాధ్యత నాది

- రాయలసీమ దిశా దశను మార్చేది నీరు
- పశువులకు గడ్డి లేనప్పుడు, ఇతర ప్రాంతాల నుంచి గడ్డి తెప్పించి వాటి ఆకలి తీర్చా
- రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని మొట్టమొదట ఆలోచించిన నాయకుడు ఎన్టీఆర్
- రాయలసీమకు జీవనాడి అయిన హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు శరవేగంగా పూర్తి
- రికార్డు స్థాయిలో ఈ పనులు పూర్తి చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు

నంద్యాల

రాయలసీమ చరిత్రలో ఈరోజు (జూలై 17) ఒక శుభదినంగా నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల పర్యటన సందర్భంగా అన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన తాను రాయలసీమకు నీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన ఈ రోజును ఎప్పటికీ మరచిపోలేనంటూ ఉద్వేగభరితంగా మాట్లాడారు. రాయలసీమ దిశా దశను మార్చేది నీరు అని సీఎం ప్రస్తావించారు. గతంలో రాయలసీమలో నీటి కొరత వల్ల - మిగతా3లో

అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత

- గత రెండు రోజులుగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణం
- యాత్రా మార్గంలో భారీ వర్షాలు కురియనున్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు
- కుండపోత వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడే అవకాశం



ప్రభుత్వంలో కలవాలన్న ఆహ్వానం తర్వాత.. ఫడ్నవీస్‌ను కలిసిన ఉద్ధవ్ ఠాక్రే

- శాసన మండలి చైర్‌పర్సన్ రామ్ షిండే గదిలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఉద్ధవ్ ఠాక్రే సమావేశం
- అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి నియామకం, వివాదాస్పద త్రిభాషా విధానం వంటి అంశాలపై చర్చ

బంగ్లాదేశ్‌లో పాక్ తాలిబన్ల నియామకాలు!

- ఉగ్రదాడులకు పాల్పడుతున్న తెహ్రీకే ఈ తాలిబన్ పాకిస్థాన్ ఇప్పుడు తన కార్యకలాపాలను బంగ్లాదేశ్‌కు విస్తరించింది
- భారత్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం

వాగ్దానాలకు అతీలేదు గతి లేదు

- మందు కావాలని మాత్రం ఆలోచించారు
- 'కూటమి నేతల మెడలు వంచి పాలన చేయించాలనే ఉద్దేశంతోనే బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం చేపట్టాము
- ఐదు కోట్ల మందిపై ప్రమాణం చేసి భవిష్యత్తు గ్యారెంటీ అంటూ బాండ్లు ఇచ్చారు చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- ఇచ్చిన వాగ్దానాలను కూటమీ ప్రభుత్వం నెరవేర్చలేదు.

పశ్చిమ గోదావరి జిల్లా:

కూటమ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలకు చేసిన పాలనకు పొంతన లేదని వైఎస్సార్‌సీపీ ఉయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్. బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. జిల్లాలోని ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ పీవీఎల్ నరసింహరాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు, కన్వీనర్ ఉమాబాల, మాజీమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిన్నమిల్లి వెంకటరాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు బొత్స మాట్లాడుతూ.. 'కూటమి నేతల మెడలు వంచి పాలన చేయించాలనే ఉద్దేశంతోనే బాబు షూరిటీ మోసం - మిగతా3లో

స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25లో ఏపీకి ఐదు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

- 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా ఇండోర్
- స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు

బెంగళూరు తొక్కిసలాటపై ప్రభుత్వం సంచలన నివేదిక

- ఆర్సీబీ, కోహ్లీపై ఆరోపణలు!
- వేడుకలకు సంబంధించి వారు సమాచారం మాత్రమే ఇచ్చారు
- అంతేగానీ.. వేడుకల గురించి ఫార్మట్ ప్రకారం అనుమతులు కోరుతూ ఎలాంటి అభ్యర్థనలు చేయలేదు
- ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలి

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అన్ని దానాల్లో అన్నదానం మిన్న
రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్

రాయచోటి ప్రజా జ్యోతి జూలై 17 లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో గాలివీడ మండలం,నూలివీడు గ్రామం నక్కలవాండ్లపల్లి వాస్తవ్యులు సిద్దుమళ్ళ పార్వతమ్మ గారి 4 వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు వీరాంజనేయులు ,మల్లికార్జున ల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రీజనల్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలిపారు. అనంతరం దాతలు వీరాంజనేయులు ,మల్లికార్జున మాట్లాడుతూ ఈరోజు మా తల్లి కీ.శే సుద్దుమళ్ళ పార్వతమ్మ గారి 4 వ వర్ధంతి సందర్భంగా మా తల్లి గారి జ్ఞాపకార్థంగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,లయన్ యస్.షంషీర్ వలి,దాత కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య,దేవనాథ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్ర బాపట్ల దిశగా కమిషనర్ కృషి

బాపట్ల పట్టణంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం
మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి ఆకస్మిక తనిఖీ
బాధ్యతాయుతంగా పనిచేయండి సిబ్బందికి ఆదేశాలు

బాపట్ల జులై 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించేందుకు మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధులు, నోట్లు, డ్రైనేజీ వ్యవస్థలు, చెత్త చెదారం సముదాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని, డ్రైనేజీలను బాగా శుభ్రపరచి నీటి ప్రవాహానికి మార్గం కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పిచ్చి చెట్లు, ముళ్ల పొదలు పట్టణ అందాన్ని హరించడమే కాకుండా, ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నాయని, వాటిని తొలగించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దించనున్నట్లు తెలిపారు. ప్రతి వార్డులోనూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించేందుకు సూపర్‌వైజర్లు నియమించాలని సూచించారు. సిబ్బంది పారిశుద్ధ్యంపై పూర్తి స్థాయిలో శ్రద్ధ వహించాలని, అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే నిలిచి ఉన్న నీరు, పారుదల లేకపోవడముతో దోమలు పెరిగే పరిస్థితి తలెత్తుతుందని పేర్కొన్నారు. వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు.ఈ తనిఖీలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నజీర్ సిహెచ్ కరుణ సచివాలయ సిబ్బంది సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

విద్యపై ప్రభుత్వం చెయ్యవలసింది ఆర్భాటం కాదు విద్యా ప్రమాణాలు పెంచడం, పర్యవేక్షణ చెయ్యడం

జెరిపిటి వీరాంజనేయులు,ప్రజా సంకల్ప వేదిక,
రాష్ట్ర మీడియా అండ్ జర్నలిజం వైస్ ప్రెసిడెంట్.

రాయచోటి ప్రజా జ్యోతి జూలై 17 ప్రభుత్వ పాఠశాలలలోని విద్యపై ప్రభుత్వం చెయ్యవలసింది ప్రచార ఆర్భాటం కాదు, ప్రభుత్వ పాఠశాలలలోని చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడం అలాగే ప్రభుత్వ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ అవసరం అని ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మీడియా అండ్ జెర్నలిజం వైస్ ప్రెసిడెంట్ జెరిపిటి వీరాంజనేయులు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా తామేదో ప్రభుత్వ పాఠశాలలను ఉద్ధరిస్తున్నట్టు ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడమే తప్పా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి అని అన్నారు. గౌరవ విద్యా శాఖా మంత్రి గారి వ్యాసం ఓ పత్రికలో నేను చదివాను ఆ సారాంశం క్లుప్తంగా...బడులు తెరిచే నాటికి 35,94,774 మందికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందజేసాం. నాణ్యమైన యూనిఫామ్, బ్యాగు, బూట్లు, బెల్టు, పుస్తకాలను అందించాం. తల్లికి వందనం కింద 13 వేల చొప్పున అర్హులైన 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో దాదాపు 10 వేల కోట్లు జమ చేసాం. విద్యా శాఖా మంత్రి గారు చెప్పింది నిజమే అయితే ప్రభుత్వం ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మరి ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ప్రతీ సంవత్సరం పెరగకుండా ఎందుకు తగ్గుతున్నట్టు....????? ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఎందుకు దిగజారుతున్నాయి..? గౌరవ మంత్రి గారు వీటి గురించి సమీక్ష గాని ఆలోచన గాని చేసారా..? నేను ఒకటే ఇక్కడ ప్రస్తావిస్తున్నా, విజ్ఞులయిన వారు కాస్త ఆలోచన చెయ్యండి. మన ఆంధ్ర ప్రదేశ్ కి సంబందించి అసర్ (అన్యువల్ స్టేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) సర్వే గాని, పరఖ్(పెర్ఫార్మెన్స్ అసెస్మెంట్ రివ్యూ అండ్ అనాలసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఆఫ్ హోలిస్టిక్ డెవలప్మెంట్) సర్వే గాని మనం గమనిస్తే క్షేత్ర స్థాయిలో ఫలితాలు ఆసించినంత స్థాయిలో లేవు. మన ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు దారుణంగా ఉన్నాయి. ఏ ప్రభుత్వం అయినా మేము ప్రభుత్వ పాఠశాలల కోసం ఇది చేసాం, అది చేసాం అని చెప్పడం కాదు క్షేత్ర స్థాయిలో పరిశీలించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించాలి, ప్రభుత్వ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి, ప్రతీ

ప్రభుత్వ ఉద్యోగి, ప్రజా ప్రతినిధి కూడా వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోని చదివించేలా కఠిన నిబంధన పెట్టినప్పుడు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు వారి పిల్లల్ని విదేశాలలోను, కార్పోరేట్ పాఠశాలలలోను ఇంగ్లీష్ మీడియం చదువులు చదివిస్తూ రాష్ట్ర ప్రజలు అందరూ కూడా మన మాతృ భాష అయిన తెలుగును గౌరవించాలి, అందరూ తెలూగులోనే మాట్లాడాలి, మేము ప్రభుత్వ పాఠశాలలను, మన మాతృ భాషను గౌరవిస్తూ ఎంతో చేస్తున్నాం అని చిలుక పలుకులు పలికితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు అని ప్రభుత్వాన్ని విమర్శించారు.

పారదర్శకమైన పాలన అందించటమే కూటమి ప్రధాన లక్ష్యం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, జూలై 17, (ప్రజాజ్యోతి) స్థానిక సమాజంలో ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేసే కార్యక్రమమే సుపరిపాలనలో తొలి అడుగని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు.నందిగామ పట్టణంలోని 9వ వార్డు ముక్కపాటి కాలనీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, స్థానిక ప్రజలతో సమావేశమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సమీపంలోకి తీసుకెళ్లడం, పారదర్శకమైన పరిపాలనను అందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక ప్రజల సమస్యలను ఆలకించి, వారి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. నందిగామ నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, ఆరోగ్య సౌకర్యాల మెరుగుదల, మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాము. సుపరిపాలన ద్వారా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా

చూస్తాము," అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ముక్కపాటి కాలనీ నివాసులు ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం పొందారు. ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేసిందని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.

పెనుగొండ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా నక్క శాస్త్రి

గతంలో సొసైటీ వైస్ చైర్మన్ గా సేవలందించిన శాస్త్రి

ప్రజాజ్యోతి, (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, జులై -17 : రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ పాలకవర్గాలకు తెరలిపింది .సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్వరులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పెనుగొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ) చైర్మన్ గా నక్క వేద వ్యాస శాస్త్రిని నియమించారు. శాస్త్రి గతంలో సొసైటీ వైస్ చైర్మన్ గా పనిచేశారు. ఆయనతోపాటు సొసైటీ కమిటీ సభ్యులుగా వేంద్ర మురళి, కేవీ సత్యనారాయణను నియమించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వీరు త్వరలోనే ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శాస్త్రి, కమిటీ సభ్యులు ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 15వ వర్ధంతి వేడుకలు

పోడూరు / తాడంట, జులై 17,(ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).ప్రజల కోసం జీవించేవారు మరణించిన ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా జీవించే ఉంటారని వల్లూరు సర్పంచ్ నేలపూడి బేబీ అన్నారు. వల్లూరు మాజీ సర్పంచ్ సిపిఎం నాయకులు కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 15వ వర్ధంతి వేడుకలు వల్లూరు సెంటర్లో ఆయన స్థూపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కుటుంబ సభ్యులు చిట్టూరి రాంబాబు తన తండ్రి చిట్టూరి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు మైలే ఏసురత్నం మాట్లాడుతూ తన చివరి శ్వాస విడిచేంతవరకు ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి కామ్రేడ్ రామకృష్ణ అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజా ఉద్యమంలో కూడా రామకృష్ణ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. వల్లూరు సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గేద్దాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసరావు, దేవళ్ల రమేష్, ఏడిది శ్రీనివాసరావు, ఏడిది వెంకట కృష్ణారావు, చిట్టూరి శ్రీనివాస్, బొర్రా ధర్మారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటేశ్వరరావు, బాలాజీ, విజయ్ కుమార్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

కేసులు చేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ ప్రవీణ్ కుమార్ కు, ఎస్పీ వెంకట స్వామికి ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్

గుంతకల్లు జూలై 17 (ప్రజా జ్యోతి): అనంతపురం జిల్లా క్రైమ్ మీటింగ్ నందు జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్, గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ సమక్షంలో త్వరితగతిన కేసులు చేదించడం మరియు నకిలీ బంగారం కేసు నందు ప్రతిభ కనబరిచినందుకుగాను గుంతకల్లు రూరల్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రవీణ్ కుమార్ కి మరియు కసాపురం ఎస్.ఐ. టి పి.వెంకటస్వామి కి జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమెంటో లు అందజేయడం జరిగింది.

వినాయక ఘాట్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మరియు టిడిపి పట్టణ ఇన్చార్జ్ నారాయణ స్వామి

గుంతకల్లు జూలై 17 (ప్రజా జ్యోతి): గురువారం గుంతకల్లు పట్టణంలోని వినాయక ఘాట్ ను మున్సిపల్ కమిషనర్ మరియు టిడిపి పట్టణ ఇన్చార్జ్ నారాయణస్వామి పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మరియు నారాయణస్వామి మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి సందర్భంగా నిమర్జన కార్యక్రమానికి చేపట్ట పలసిన ముందు జాగ్రత్త పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్,ఎస్సిపి శ్రీనివాసులు, సుదర్శన్ ఏఈ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేత.

పోడూరు, జులై 17,(ప్రజాజ్యోతి న్యూస్. (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్). పోడూరు మండల పరిధి లోని 33/11 పెనుమధం సబ్ స్టేషన్ కు వచ్చు 33 కేవీ టాపింగ్ లైన్ పై చెట్లు కొమ్మలు తొలగించు కా రణం చేత పెనుమధం లోకల్ ఫీడర్ మరియు వాటర్ వర్క్స్ ఫీడర్ మరియు గుమ్ములూరు ఫీడర్ లకు శుక్రవారం విద్యుత్ సప్లై నిలిపి వేయబడును అందువల్ల ఈ క్రింది గ్రామాలకు పెనుమదం ,గుమ్ములూరు ,పైపైడావా, బండారుచెరువు ,మరియు అప్పన్న చెరువు మరియు రాజులగరువు గ్రామాలకు ది.18.07.2025 న ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని ,ప్రజలు సహకరించాలని నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. మధుకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ నియమించినట్టు ప్రభుత్వ ఉత్తర్వులు

లక్కిరెడ్డిపల్లి జులై 17 (ప్రజా జ్యోతి) లక్కిరెడ్డిపల్లి మండలం కేంద్రంలో కడప రూట్ లో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ నాయక్ నియమించినట్టు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకటన చేసింది నామినేట్ పదవులు దక్కినందుకు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు.

రాయచోటి సబ్ జైలు విజిట్

రాయచోటి ప్రజా జ్యోతి జూలై 17 గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు , జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాది మరియు ఖైదీలు అన్నారు. ఈ కార్యక్రమములో రాయచోటి సబ్ జైలు పాల్గొన్నారు.

నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పిట్టల శ్రీదేవి నియామకం.

మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి..
బీజేపీకి కేటాయింపు

నందిగామ, జూలై 17 (ప్రజాజ్యోతి) నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని బీజేపీకి కేటాయించారు. కంచికచర్ల పట్టణానికి చెందిన బీజేపీ నాయకురాలు పిట్టల శ్రీదేవిని ఈ పదవికి ముఖ్య నాయకులు నియమించారు. శ్రీదేవి నాయకత్వంలో మార్కెట్ యార్డ్ అభివృద్ధి, రైతులకు సంక్షేమం కోసం మరింత పారదర్శకంగా సేవలందించేందుకు కోసం కృషి చేయలని రైతులకు అనుకూలంగా విధానాలను అమలు చేయడం, ధరల స్థిరత్వాన్ని కాపాడటం, నకిలీ విత్తనాలు, ఎరువులపై నిఘా పెట్టడం వంటి బాధ్యతలు చేపట్టాలని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

చంద్రబాబును నమ్మితే షూరిటీగా మోసం గ్యారంటీ

శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ.

భీమవరం జులై 17 ప్రజాజ్యోతి ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు చంద్రబాబును నమ్మితే ఆయన షూరిటీగా మోసం గ్యారంటీగా చేస్తారని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలియజేశారు.గురువారం ఉండి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు ఆధ్వర్యంలో నిర్మల్ ఫంక్షన్ హాల్ నందు బాబు షూరిటీ – మోసం గ్యారంటీ రీ కాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ,పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, పార్లమెంట్ ఇన్చార్జ్ గూడూరి ఉమాబాల, తదితర వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గతంనుంచి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడం కోసం ఎన్నికల సమయంలో అమలకు సాధ్యం కానీ నోటికి వచ్చిన హామీ నెల్ల ప్రజలకు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను మోసం చేయడం ఆయనకు అలవాటుగా మారిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుకి ఇదేమి కొత్త కాదని ఎద్దేవా చేశారు.గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటూ సూపర్ సిక్స్ హామీలను ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలు ఒక్కటి కూడ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని,కూటమి ప్రభుత్వం అరకొరగా అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి వివరాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచండి.

అవసరమయ్యే మందులను ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండేలా చూడండి
మండల ప్రత్యేక అధికారి, ఎమ్మార్వో, ఎంపీడీఓ తరచుగా పర్యవేక్షించాలి.
కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి) ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

కురబలకోట ప్రజా జ్యోతి జూలై 17 కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు. గురు వారం ఉదయం కురబలకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ప్రతిరోజు ఓపి ఎంత వస్తున్నారు, ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని, వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, డయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర సంబంధిత వ్యాధిగ్రస్తులు ఎంతమంది వస్తున్నారని, ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులు కొరత ఏవేవి ఉన్నాయని తదితర అంశాలను కలెక్టర్ డాక్టర్ చక్రవర్తి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా లేదా అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులను తెప్పించుటకు ఇండెంట్ ను ఎప్పటికప్పుడు తయారుచేసి పంపాలన్నారు. అలాగే మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని, తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని, ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తనపై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని పీహెచ్సీలలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదని వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, మేటర్నల్ హెల్త్, నియోనేటల్ హెల్త్, అభ ఐడి మ్యాపింగ్, తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పిహెచ్సిలు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రతి 15 రోజులకు ఒకసారి మండల ప్రత్యేక అధికారి, ఎమ్మార్వో, ఎంపీడీవో అంగన్వాడి సెంటర్లు, స్కూల్లు పిహెచ్సి ఎస్ డబ్ల్యూ పిసి, హాస్టల్లో విజిట్ చేయాలని వచ్చిన ప్రతిసారి విజిటర్స్ బుక్ నందు మీ అభిప్రాయాలను అందులో నమోదు చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో పరిశుభ్రత ఇంకా మరింత మెరుగుపడేలా చూడాలని డాక్టర్ మరియు సిబ్బందికి తెలియజేశారు. అనంతరం కురబలకోట చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి) పరిశీలించిన జిల్లా కలెక్టర్ కురబలకోట గ్రామ పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎంతమంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు, రోజూ ఎంత చెత్త వస్తుంది, సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారు, తడి చెత్త పొడి చెత్త విడివిడిగా వేరు చేస్తున్నారా లేదా, నేడు ఎంత మంది నుంచి చెత్త సేకరించారు, గృహాల నుండి చెత్తను ఏ సమయం నుండి ఏ సమయం లోపల సేకరిస్తున్నారు, ట్రై సైకిల్, ఆటోలు ఎన్ని ఉన్నాయని, శానిటేషన్ వర్కర్లకు జీతభత్యాలు ఎప్పటివరకు ఇచ్చారు, ఈ ఎరువును అమ్ముతున్నారా తీసుకెళ్ళుటకు రైతులు ముందుకు వస్తున్నారా, 15 వ ఆర్థిక సంఘం నిధులు ఎంత ఉన్నాయి సంబంధిత వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ఇంటింటి నుండి తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ అంగళ్లు, కురబలకోట పాజిటివ్ రెస్పాన్స్ 85 శాతం ప్రజల నుండి అభిప్రాయాన్ని తెలిపారని ఇంకా మంచి పురోగతి సాధించాలన్నారు. అలాగే మట్లి వారి పల్లి నందు గ్రీన్ అంబాసిడర్ల కొరత, వారి జీతభత్యాలకు నిధుల కొరత, ట్రై సైకిల్స్ ద్వారా చెత్త సేకరించుటకు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్ళుటకు దాదాపు రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం వస్తున్నదని అందువల్ల ఆ గ్రామాలలో కొంత వెనకబడి ఉన్నామని ఎంపీడీవో తెలిపారు. చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి)తడి పొడి చెత్తను వేరు చేయుటకు చెత్తంతా రోడ్డు పైన వేసారని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనుంజయలు, ఎంపీడీవో గంగయ్య, డాక్టర్ చక్రపాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అన్నమయ్య జిల్లాలో పోలీసులకు హెల్త్ చెకప్

అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 17 జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టిన హెల్త్ చెకప్ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం సేవలు అందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. విధి నిర్వహణలో ఒత్తిడి, సమయపాలన లేకపోవడం వంటి కారణాల వల్ల పోలీసులు తమ ఆరోగ్యంపై తగిన శ్రద్ధ పెట్టలేకపోతున్నారని ఆయన అన్నారు. ఈ హెల్త్ చెకప్ కార్యక్రమం ద్వారా పోలీసులు తమ ఆరోగ్య స్థితిని తెలుసుకుని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడానికి వీలవుతుందని తెలిపారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని పోలీసులకు సూచించారు.పోలీసుల శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటేనే, వారు ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఏఎస్పీ గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతున్న రాష్ట్రానికి నష్టం కలిగించాలి అని జగన్ ఆలోచనలు

చంద్రబాబు నాయుడు గారు నిరంతరం రాష్ట్ర ప్రయోజనాల కోసం తపనతో పనిచేస్తున్నారు
రాష్ట్రంలో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజాసేవకే అంకితమైన విద్యాశాఖమంత్రి నారా లోకేష్ బాబు గారు
రాయచోటి నియోజకవర్గం లో ప్రజాసేవే పరమావధిగా ప్రజల కష్టాలను పరిశీలిస్తూ ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటున్న మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు
గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

రాయచోటి ప్రజా జ్యోతి జూలై 17 ప్రజాస్వామ్యాన్ని హేళన చేసే విధంగా జగన్ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాను సారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలోగురువారం నాడు 103వ బూతు నందు సుపరిపాలన తొలి అడుగు .. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో గాజుల ఖాదర భాష ఇంటింటికి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకుపెన్షన్లు 4000 రూపాయలు ఇస్తున్నందుకు వారు సంతోషముతో కరపత్రంపై ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఫోటో ను కళ్ళకు అద్దు కొని దేవుడు లాంటి వారు చంద్రబాబు నాయుడు గారు అని చెబుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చాలా బాగున్నదనీ గత ప్రభుత్వంలో అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డామని ప్రజలు తెలిపారని చెప్పారు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి వైసిపి వారికి ఎంతసేపు శవ రాజకీయాలపై దృష్టి తప్ప మరొకటి లేదన్నారు రాష్ట్రం కోసం పనిచేస్తున్న నాయకుడు ఎవరు శవ రాజకీయాలు చేస్తున్న నాయకుడు ఎవరు అనేవి ప్రజలకు స్పష్టంగా తెలుసు అని తెలిపారు అభివృద్ధిలో ముందుకు వెళుతున్న రాష్ట్రానికి నష్టం చేయాలని అనేక ప్రయత్నాలు వైసిపి వారు చేస్తున్నారని తెలిపారు కుటుంబంలో కష్టాలు సమస్యలు ఏదైనా ఉంటే మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి వెళితే తప్పకుండా పరిష్కరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమావాస్య రెడ్డయ్య మంజునాథ్ రోఫా అమీర్ భాష హైదర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ తో కలసి గోవా గవర్నర్ అశోక గజపతి రాజు ను అభినందనలు తెలిపిన శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు,

పాతపట్నం జూలై 17, ప్రజా జ్యోతి న్యూస్ గోవా గవర్నర్ గా నియమితులైనటువంటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, విజయనగర రాజ వంశీయులు పూసపాటి అశోక్ గజపతి రాజు ని గురువారం నాడు విజయనగరంలోని అశోక్ బంగ్లాలో మర్యాద పూర్వకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు.అశోక్ గజపతి రాజు సుదీర్ఘ కాలం పాటు శాసనసభ్యునిగా,కేంద్ర రాష్ట్ర మంత్రులుగా రాజకీయాలు ప్రారంభం నాటి నుంచి నేటి వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి అని కొనియాడారు.అలాగే అశోక్ గజపతి రాజు గారు లాంటి సీనియర్,నిజాయితీ గల వ్యక్తిని గవర్నర్ గా సిఫార్సు చేసి నియమించినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

ఈనెల మూడో శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని ం అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి ప్రజా జ్యోతి జూలై 17 గురువారం మధ్యాహ్నం అమరావతి లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పి-4, పాజిటివ్ పీపుల్ పర్సెప్షన్, ఎం ఎస్ ఎం ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 కార్యక్రమంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శలతో మ్యాప్ చేసే ప్రక్రియ జరుగుతోందని అన్నమయ్య జిల్లాలో గుర్తించబడిన బంగారు కుటుంబాలను మార్గదర్శలతో మ్యాప్ చేసే ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలన్నారు. గ్రామ సభల నిర్వహణ బంగారు కుటుంబాల అవసరాల గుర్తింపు తదితర ప్రక్రియలను త్వరగా పూర్తిచేసి మ్యాప్ చేయాలన్నారు. జనాభా నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తయారు చేసేందుకు ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ఆరు ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు భూమి అవసరమైన నియోజకవర్గాలలో భూమి కేటాయింపు జరగాలన్నారు. ప్రపంచ బ్యాంకు చేయూతతో నిర్వహిస్తున్న ర్యాంప్ ప్రాజెక్టు లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలు పంచాయతీరాజ్ సేవలు, రేషన్ పంపిణీ,దీపం 2.0, ఏపీఎస్ఆర్టీసీ సేవలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు మరియు ప్రభుత్వ పనులకు ఉపయోగకరంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జెన్ చాట్ బాట్ ప్రాజెక్టుకు సహకరించేలా చర్యలు చేపట్టాలని సిపిఓ ను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల మూడో శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనికి అధికారులు అందరూ సిద్ధంగాఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన పెంచి ప్లాస్టిక్ వాడటానికి తగ్గించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బోనాల విందు కార్యక్రమం కోసం బోరెడ్డిగారిపల్లెలో స్థలాన్ని పరిశీలించిన మంత్రి మండిపల్లి

విందు కార్యక్రమానికి అధికారులు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మనవి

చిన్నమండెం ప్రజా జ్యోతి జూలై 17 (20-07-2025) వ తేదీన అనగా ఆదివారం రోజు చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఇచ్చే విందు కార్యక్రమం కోసం స్థలమును పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పి వచ్చే నాయకులకు వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు..

ప్రతి ఇంటికీ అభివృద్ధి సందేశం: సుపరిపాలన తొలి అడుగు లో భాగంగా ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



కాకినాడ జూలై 17 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం నగర పంచాయతీ 19వ వార్డులో గురువారం సుపరిపాలన,తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు హారతులతో స్వాగతం పలికినట్లు,కూటమి పాలన బావుంది. అన్ని పథకాలూ అందుతున్నాయి అని స్థానికులు అభిప్రాయపడినట్లు ఆమె తెలిపారు. అయితే కొన్ని గల్లీలలో వీధిదీపాలు వెలగడం లేదని ప్రజలు చెప్పగా, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

కూటమి ని నమ్మి మోసపోయిన ప్రజలు

మాజీ ఎమ్మెల్యే జగన్మోహన్రావు

నందిగామ, జూలై 17 (ప్రజాజ్యోతి) బాబు సూరిటీ-మోసం గ్యారంటీ నందిగామ పట్టణంలో గురువారం విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తల తో సమావేశమైన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం లోకి వచ్చేందుకు అమలు సాధ్యంకానీ హామీలివటం అధికారం లోకి వచ్చిన తరువాత విస్మరించటం ముఖ్యమంత్రి చంద్రబాబు కు వెన్నెతో పెట్టిన విద్యని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. ముఖ్యంగా పట్టణంలోని 20 వార్డుల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు.కూటమి ని నమ్మి మోసపోయిన ప్రజలు అని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల పూర్తిగా మోసపోయారని జగన్మోహన్ రావు తెలిపారు ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమీ లేకపోయినా సుపరిపాలన – తొలి అడుగు అంటూ ప్రజలను మరోసారి ఏ మార్చే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ పథకాలను అదిగో చేస్తున్న ఇదిగో ఇస్తున్నామంటూ అసత్య ప్రచారాలు చేయటం తప్ప ఒక పథకాన్ని కూడా సమర్థవంతంగా అందించిన దాఖలాలు లేవని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కూటమి ప్రభుత్వ మాత్రం ఇచ్చే అరకొర పథకాలను షరుతులు విధించి అనర్హులంటూ లబ్దిదారులను కుదిస్తుందని తెలిపారు.వారి మోసాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్,పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి

చిన్నమండెం ప్రజా జ్యోతి జూలై 17 గురువారం ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు పాల్గొన్నారు

రైతుగా పుట్టడం ఒక శాపమా..

అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 17 అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి గాలివీడులో జీవాల సంత పరిశీలన చేయడం జరిగింది. అక్కడ ఉండబడినటువంటి వ్యాపారస్తులను అడగ్గా అయ్యా మేము రైతుగా పుట్టడం ఒక శాపముగా మారిందనీ మాకు అనిపిస్తుంది .ఒకపక్క కరువుతో పొలము పెడదామా అంటే వర్షం రాకపోయా సేద్యం చేసుకుంటూ గొర్లు మేకలు మేపుకొని జీవనం సాగిస్తామంటే ఈ కరువుతో జీవాళ్లకు మేపు, నీళ్లు లేక ఈ జీవాలను మేము ఇక కాపాడలేం అనుకుని ఈ సంతలో అమ్మకానికి పెట్టవలసి వచ్చింది. ఈ బతికే బతుకు కూడా ఈ విధంగా అయిపోతే రైతును కాపాడే వారే లేరా అని ఆవేదన చేయడం జరిగింది. ఈ అన్నమయ్య జిల్లాలో ఒకవైపున కరువుతో రైతులు సతమతమైపోతున్నారు ఈ రైతులు ఈ విధంగా నష్టపోతున్నారని దీనికి సంబంధించిన అధికారులు నిర్లక్ష్యం వలన ప్రభుత్వాలకు తెలియజేయడం లేదు మేము రైతు సంఘం గా అధికారులకు

పాలకులకు ఒకటే తెలియజేస్తున్నాం ఆకలైన వారికి అన్నము పెట్టే వాడే రైతు అటువంటి రైతు పైన ఏమాత్రం కనికరం లేకుండా మీరు ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదని మేము చెపుతున్నాం ఇప్పటికైనా రైతే రాజు రాజ్యానికి ఎన్నముక్క అని చెప్పుతున్నారు తప్ప రైతుకు సహాయసహారాలు అందడం లేదని చెప్తున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా రైతుల పైన దయ దక్షిణాన నుంచి రైతును కాపాడాలని మరొకసారి ఉద్యమ నమస్కారాలతో తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో కిష్టయ్య రమేష చంద్రశేఖరు మరి కొంతమంది రైతులందరూ కూడా పాల్గొన్నారు

నేతృత్వంతోనే విద్యా రంగానికి నూతన దిశ...

నేతృత్వ లక్షణాల వికాసం ద్వారా విద్యారంగ అభివృద్ధికి దిశ నిర్దేశం... జిల్లా వ్యాప్తంగా 280 మోడల్ పాఠశాలల హెడ్‌మాస్టర్లకు విజయవంతంగా శిక్షణా శిబిరం ముగింపు... నాయకత్వ లక్షణాలు నాణ్యమైన విద్యకు మూలస్తంభం: డైట్ లెక్చరర్ నరసింహారెడ్డి

నేతృత్వ శిక్షణతో మారుతున్న మోడల్ స్కూళ్ల ముఖచిత్రం: అర్చన విద్యాసంస్థల అధినేత డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి

రాయచోటి ప్రజా జ్యోతి జూలై17 నేతృత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకొని విద్యా రంగానికి మార్గదర్శకులవ్వాలి అంటూ డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో మోడల్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కోసం జిల్లా కేంద్రమైన రాయచోటి అర్చన కళాశాల వేదికగా నిర్వహించిన నాలుగు రోజుల శిక్షణా శిబిరం గురువారంతో విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మడితాటి నరసింహా రెడ్డి మాట్లాడుతూ తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశం పెరుగుతుంది. మోడల్ పాఠశాలలు విద్యా నూతన ఒరవడికి బీజం వేస్తున్నాయి" అని వ్యాఖ్యానించారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి, తల్లిదండ్రులతో సమన్వయం, విద్యార్థుల నమోదు పెంపు తదితర అంశాలపై ఉపాధ్యాయులు సజాగ్రతతో పని చేయాలని సూచించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలదే ఒక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. అర్చన కళాశాలల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు శిక్షణా శిబిరాలు దోహదం చేస్తాయన్నారు.

ప్రధానోపాధ్యాయులలో నూతనోత్సాహం నింపిన శిక్షణ శిబిరం... అర్చన విద్యాసంస్థల యందు శిక్షణా ఏర్పాట్లు భేష్ డైట్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన నాయకత్వ వికాస శిక్షణా శిబిరం అర్చన విద్యాసంస్థలలో ఈ నెల 14 నుంచి 17 వరకు విజయవంతంగా ముగిసింది. మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్న ఈ శిబిరం, అనుభవజ్ఞులైన నిపుణుల ద్వారా నిర్వహించబడింది. ఇక శిక్షణకు సుదూరాలకేమీ అవసరం లేదు గతంలో శిక్షణల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు రాయచోటిలోనే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నందుకు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. అర్చన విద్యాసంస్థల్లో శిబిరానికి అన్ని ఏర్పాట్లు కచ్చితంగాశిక్షణ కు అవసరమైన భౌతిక వసతులు, తరగతి గదులు, ఆహార సదుపాయాలు, టెక్నాలజీతో కూడిన వేదికలతో ఆహ్లాదకరమైన వాతావరణంలోఇంటిని మరిపించే రుచికరమైన వంటలతో అర్చన విద్యాసంస్థలు ఉత్తమంగా

నిలిచినట్టు పేర్కొన్నారు. నూతనోత్తేజంతో తిరిగిన ప్రధానోపాధ్యాయులు నాయకత్వ శిక్షణ ఉపాధ్యాయుల్లో నూతనో త్సాహాన్ని నింపిందని, పాఠశాలల అభివృద్ధిలో దోహదపడే శక్తిని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు.

ఆర్ పి లకు సన్మానం.. . ఉత్తమ శిక్షణను అందించిన రీసోర్స్ పర్సన్లను అర్చన విద్యాసంస్థల అధినేత డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి మెమెంటో, దుస్సాలువతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ఎ.ఎం.ఓ సమీముల్లా, కళాశాలల ప్రిన్సిపాల్స్ అండ్ ఆర్ పి లు దిలీప్ కుమార్ , కె రమేష్ , మల్లేష్ వలీ, హేమంత్ కుమార్, రెడ్డి ప్రదీప్, కవిత, లీలా, శ్రీహరి, మయాన ఆఫ్రోజ్, శ్రావణి, వివిధ ఉపాధ్యాయ సంఘ నేతలు, వ్యాయామ ఉపాధ్యాయుల జిల్లా కార్యదర్శి వీరాంజ నేయులు, మాస్టర్ ఫెసిలిటేటర్లు, 280 మంది ప్రధానో పాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు

రాయచోటి జులై 17 (ప్రజా జ్యోతి)
రాయచోటి మండలంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా మాజీ ఎంపీపీ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి నియమించినట్టు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకటన చేసింది నామినేట్ పదవులు దక్కినందుకు అనుంపల్లి గ్రామం తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు.

వంద శాతం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పూర్తి

అభినందించిన చమర్తి జగన్ మోహన్ రాజు

అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 17 సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో 100 శాతం కార్యక్రమం పూర్తి చేసిన వీరబల్లి మండలం గుర్రప్పగారిపల్లి బూత్ కన్వీనర్ యం.రామకృష్ణంరాజు ను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు శాలవాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శభాష్ గుర్రప్ప గారి పల్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బూత్ నెంబర్ 221 లో 100 శాతం టార్గెట్ ను పూర్తి చేసినందుకు చాలా ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ టార్గెట్ ను వేగంగా పూర్తి చేసి రాజంపేట నియోజకవర్గం ను ముందంజలో నిలపాలను ఆయన తెలియజేశారు.

సహకార సంఘం చైర్మన్ బి శ్రీనివాసులు రెడ్డిని సన్మానించిన జనసైనికులు

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరోసుబ్బు తెలుగుదేశం పార్టీలో కొన్ని సంవత్సరాల నుంచి కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైనది ఎందుకంటే పామిడి మండలం ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉండి పార్టీని నమ్ముకున్న దానికి పట్టణానికి చెందిన బి శ్రీనివాసులు రెడ్డి కి సహకార సంఘం చైర్మన్గా అవకాశం దక్కింది విరితొ పాటు కూటమి నాయకులు కూడా మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి తండ్రికి సహకారం సంఘం డైరెక్టర్గా నల్లకాదరుబాషా కు అవకాశం కల్పించారు అందులో భాగంగానే గురువారం పామిడి మండల జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బి శ్రీనివాసులు రెడ్డికి ప్రధాన కార్యదర్శి షేక్షావలికి సన్మానించారు అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన దానికి గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూ రు జయరాం ప్రత్యేక ధన్యవాదాలు ఈ అవకాశాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానన్నారు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కూడా కలిసి వచ్చి నాకు సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు శరత్, ప్రధాన కార్యదర్శులు కరూర్ జగదీష్,షేక్షావలి ,సంయుక్త కార్యదర్శి లాలు ,ఆటో సిద్ధ, వడ్డే రాము,కత్రిమల సుబ్బు, సూర్య,జమీర్, ఖాజా, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బి మోహన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి చీమల రాము,అప్పన్న గారి కుమార్, వడ్డే రామంజి,నారాయణస్వామి, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు తిరుపతి ప్రజలకు అంకితం

మేయర్ డాక్టర్ శిరీష. సహచర కార్పొరేటర్లకు , కమిషనర్ గారి నేతృత్వం లోని అధికారులు సిబ్బందికి అభినందనలు .

జూలై 17, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) భారత ప్రభుత్వం ప్రతి ఏటా నగర పాలక సంస్థలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు "స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు" ను తిరుపతి నగర ప్రజల తరపున అందుకునే అరుదైన గౌరవం దక్కినందుకు గర్వంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఒక ప్రకటన లో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయిన నేపథ్యంలో న్యూఢిల్లీలోని విద్యా భవన్ లో భారత రాష్ట్రపతి గారి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య గార్ల తో కలిపి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ తన స్పందన తెలియజేశారు. లిస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డును తిరుపతి నగర ప్రజలకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. నాతోటి కార్పొరేటర్లు , కమిషనర్ గారి నాయకత్వంలో అధికారులు సిబ్బంది అవిరాల కృషి ఫలితమే ఈ అవార్డు అని మేయర్ తెలుపుతూ ఈ ప్రయత్నంలో తిరుపతి నగర ప్రజలు అందించిన సహకారం మరువలేను అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఒక సాధారణ కుటుంబం కు చెందిన నేను ఈ రోజు దేశ రాష్ట్రపతి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందగలిగాను అంటే అది మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు మహిళలకు , బలహీన వర్గాల వారి కి రాజకీయాలలో ఇచ్చిన ప్రాదాన్యత మాజీ శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి గారు నన్ను మేయర్ గా చేయడంతోనే సాధ్యం అయినదని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.. అలాంటి కృషి మనం చేస్తున్నాం కాబట్టే 2020 – 24 కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయినదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో మరింత పట్టుదలతో తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం శ్రీవారి భక్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. 2020 నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేడు ఈ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం జరిగిందని 24 లో రాష్ట్ర ప్రభుత్వం మారినా రాజకీయ ప్రభావం నగరపాలక సంస్థ మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని నగర పరిశుభ్రతను , అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అదే తరహాలో రాబోవు రోజుల్లో కూడా వివాదాలకు అతీతంగా నగరపాలక సంస్థ ను నడిపి ప్రయత్నం మేయర్ గా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.. నగర అభివృద్ధికి ఎప్పటి లాగే నగర పాలక సంస్థ కు టిటిడి, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారి,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారి సలహాలు, సహాయం తీసుకుని తిరుపతి నగర అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళతామని ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

అనుమతి లేని నవోదయ కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి

బద్వేల్ జూలై 17 (ప్రజాజ్యోతిన్యూస్) ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని గురువారం కడప ఎస్.ఎఫ్.ఐ కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా చదువు పేరుతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులకు మోసమాటలు చెప్పి వేల రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకువాలని వారన్నారు. అలానే ముక్యంగా కడప, బద్వేల్, ప్రొద్దుటూరు పోరుమామిళ్ల ప్రాంతాల్లో వీధి కి ఒకటి కోచింగ్ సెంటర్ లు నడుతున్న ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వస్తున్నాయని అన్నారు. ఇప్పటి కైనా విచారించి అనుమతులు లేని కోచింగ్ సెంటర్లని సీజ్ చేసి యాజమాన్యాల పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ కడప నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షులు శ్రీనువాసులు పాల్గొన్నారు.

పూర్వ ఇన్స్పెక్షన్ కమిషనర్ ప్రస్తుతం మహేంద్ర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా డీన్ గౌ..మాడభూషి శ్రీధర్ ఆచార్యులు



ఎన్.ఎస్.యు విశ్వవిద్యాలయ సందర్శన

జూలై 17, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) సుప్రసిద్ధ సమాచారం హక్కు చట్టంపై విశేష అవగాహన కల్పించిన భూతపూర్వ ఇన్ఫర్మేషన్ కమిషనర్ మరియు ప్రస్తుతం మహేంద్ర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా డీన్, నల్సార్ యూనివర్సిటీ లా ప్రొఫెసర్గా పనిచేసిన గౌ.శ్రీ.మాడభూషి శ్రీధర్ ఆచార్యులు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గౌ.శ్రీ. కడియం వెంకట నారాయణ రావు పుష్పగుచ్ఛంతో శ్రీధర్ గారిని ఆహ్వానించడం జరిగినది. అనంతరం విశ్వవిద్యాలయంలో జరుగుతున్నటువంటి కార్యక్రమాలు, విద్యార్థులకు ఆఫర్ చేస్తున్న వివిధ కోర్సులు, విశేషాలను ఆయనకు తెలియజేయడం జరిగినది. అనంతరం ఆయన విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాలను సందర్శించి అక్కడ సంస్కృత అధ్యయన అధ్యాపనకు చేస్తున్నటువంటి కృషిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రత్యేకించి డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగాన్ని సందర్శించి అక్కడ విద్యార్థులు ఫోర్ ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ బి.ఎడ్, బి.ఎడ్ ఎం.ఎడ్ మొ కోర్సులు సంస్కృత క్షేత్రంలో ఏ విధంగా జరుగుతున్నవో పరిశీలించడం జరిగినది. అదేవిధంగా విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ యోగ విజ్ఞానాన్ని కూడా ఆయన సందర్శించారు. విద్యార్థులచే ప్రదర్శింపబడినటువంటి యోగాసనాలను తిలకించి, హర్షాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ విద్యార్థులు యోగలో మంచి ప్రతిభను కూడా కనబరుస్తున్నారని, ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో స్టేట్ లెవల్లో సెకండ్ ప్రైజ్ యూనివర్సిటీ రావడం ఎంతో ఆనందదాయకమని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసి, అభినందించారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ అదేవిధంగా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీలో ఉన్న మాన్ స్క్రిప్ట్ ప్రిజర్వేషన్ సెంటర్ కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించి, అక్కడ ఉన్నటువంటి మాన్ స్క్రిప్ట్స్ ని ఆయన స్వయంగా పరిశీలించి, ఏఏ లిపులలో ఇక్కడ మాతృక గ్రంథాలు ఉన్నవి అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం చాలా చక్కటి వాతావరణంతో కూడి మంచి సంస్కృత జ్ఞానాన్ని, ఆధునిక జ్ఞానాన్ని, టెక్నాలజీని మరియు ప్రాచీన భారతీయ జ్ఞాన సంపత్ అయినటువంటి మాతృకా గ్రంథాలను సంరక్షిస్తూ ముందుకు వెళుతుందని ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ ఈ విశ్వవిద్యాలయం సందర్శన అంతా విశ్వవిద్యాలయం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రొ.వి రమేష్ బాబు, అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డా.కనపాల కుమార్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ సహాయకాచార్యులు డా.పి. మాధవరావు, డా.ఎ.శేఖర్ రెడ్డి బృందం విశ్వవిద్యాలయం అంతటిని కూడా ఆయనకి పరిచయం చేస్తూ ఇక్కడ జరుగుతున్న విషయాల్ని తెలియజేయడం జరిగింది.

పద్మావతి అమ్మవారి సేవలో తుడా చైర్మన్...

జూలై 17 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) సిరులతల్లి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, బీహార్ కు చెందిన ప్రీతం స్వామీజీతో కలిసి దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లను చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శించుకున్న అనంతరం పండితులు వేద ఆశీర్వచనం ఇవ్వగా టిటిడి అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

టిడిపి నాయకుడికి నివాళులు అర్పించిన యువనేత గుమ్మను ఈశ్వర్

ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి ఈరోజు గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామం నందు. టిడిపి నాయకుడు రాజు గారి తండ్రి వెంకటేష్ గారు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్నలి గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం గారి తనయుడు యువనేతలి పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ గారు లి ఎద్దులపల్లి గ్రామానికి వెళ్లి వెంకటేష్ గారిని మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం రాజు గారితో ధైర్యంగా ఉండాలని మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎద్దులపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

పాతపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార ఽ పరపతి సంఘం

పాలక కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..

పాతపట్నం జూలై 17 ప్రజా జ్యోతి న్యూస్ పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం సొసైటీ ఆవరణలో పాతపట్నం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ పాలక కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ చైర్మన్ గా బండి రవివర్మ, డైరెక్టర్లుగా కాళ్ళ కృష్ణ, సిరిపురం గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షల మేరకు రైతుల శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈవో, అధికారులు,రైతు సంఘ నాయకులు,నీటి సంఘ నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బూర్జ మండలం పి ఏ సి ఎస్ అధ్యక్షులుగా ఉగాది శ్రీరామమూర్తి నాయుడు,

సభ్యులుగా ఉట్టి లక్ష్మణమూర్తి దేవాడ శ్రీనివాసరావులిలి

బూర్జ: జూలై 17 (ప్రజా జ్యోతి) మండలంలోని గురువారం పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులుగా బగాది శ్రీరామ్మూర్తి నాయుడు, సభ్యులుగా ఉట్టి లక్ష్మణ మూర్తి, దేవాడ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ పీరికట్ల విశ్వ ప్రసాద్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు హాజరైనారు. ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులకు, సభ్యులకు, సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బగాది శ్రీరామమూర్తి నాయుడు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. మా దగ్గరకు వచ్చినటువంటి రైతులు యొక్క సమస్యను త్వరితగతిగా పూర్తి చేసి, రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని, ప్రభుత్వ నుంచి వచ్చినటువంటి ప్రోత్సాహాలను సకాలంలో అందేటట్లు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రాంజీ, కేఆర్ రాజపురం సర్పంచ్ కొరికన రాజు ,కడగల కృష్ణ, విశ్రాంతి ఉపాధ్యాయులు గోపి మాస్టర్, బుడుమూరు సత్యనారాయణ మాస్టర్, రైతులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్యే

బాపట్ల జూలై 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గురువారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. పట్టణంలోని18 – 31వ వార్డుల లో నరాలశెట్టివారి పాలెంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా, ప్రతి కుటుంబానికి కరపత్రాలు అందజేశారు. ప్రజల ఫిర్యాదులపై అధికారులకు తక్షణ చర్యల సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఇతర వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ చేతిలో కీలుబొమ్మగా మారిన ఎన్నికల కమిషన్

బిజెపి కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్మిస్తాం సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు

బద్వేల్ జూలై 17 (ప్రజా జ్యోతి న్యూస్) కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన భవిష్యత్తు పోరాటాలకు వేదికగా సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ వేదిక కాబోతున్నదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు తెలియజేశారు. గురువారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో హోం నందు నిర్వహించిన పార్టీ నియోజకవర్గ ప్రధమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. మహాసభ వేదికగా ఆయన ప్రసంగిస్తూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ శక్తులను సైతం తమకు అనుకూలంగా మార్చుకుంటున్నదని, కేంద్ర ఎన్నికల కమిషన్ సైతం మోడీ చేతిలో పావుగా మారిందని ఆయన విమర్శించారు. ఉత్తర భారత దేశంలో జరుగుతున్న ఎన్నికలలో బిజెపి వ్యతిరేక ఓట్లను రద్దు చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఓటర్ జాబితా పరిశీలన చేపట్టిందన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదనంతా అంబానీ అదానిలకు దోచిపెట్టే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని, అక్కడున్న అత్యంత విలువైన 24 రకాల ఖనిజ సంపదను దోపిడీదారుల చేతుల్లో పెట్టే ప్రయత్నం చేస్తున్నదని, ఈ దోపిడీని వ్యతిరేకిస్తున్న ఉద్యమకారులను నక్సలైట్ల పేరుతో చంపుతున్నారని దీనిని ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిడిపి వైసిపి పార్టీలు బద్ధ శత్రువులుగా ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలను మాయ చేస్తూ కేంద్రంలో బిజెపి ప్రవేశపెడుతున్న ప్రజా వ్యతిరేక బిల్లులకు ఒక్కటిగా ఓట్లు వేస్తున్నారని, మోడీ చేతిలో చంద్రబాబు, పవన్ బాబు,జగన్ బాబు ముగ్గురు బాబులు కీలు బొమ్మలుగా మారారని ఆయన ఘాటుగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో అనేక రకమైన ఆంక్షలు పెట్టి కోతలు కోస్తున్నారని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఆచరణలో కనిపించడం లేదని వారు ఘాటుగా విమర్శించారు. పార్టీ జిల్లా కార్యదర్శి బండెల ఓబయ్య గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పైన రాయలసీమ జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ పైన ఎక్కడ కూడా మాట్లాడకుండా ఉన్న సమస్యలన్నీ గత ప్రభుత్వ వైఫల్యం అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వైసిపి ప్రభుత్వం హయాంలో అర్హులకు అన్యాయం జరుగుతుందంటూ ఎన్నికల సందర్భంగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బుక్కును ప్రదర్శిస్తూ నానా హంగామా చేసిన టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రస్తుతం అదే విధానాలను కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, గత ప్రభుత్వ విధానాలను అనుసరిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలలో కోత కోస్తూ తమ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలను ప్రజలకు అందిస్తున్నామని ప్రసార మాధ్యమాలలో గొప్పగా చాటుకుంటూ ఉన్నారని గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు. అలాగే గత ప్రభుత్వం చేసిన రేషన్ కార్డుల విభజన నిర్లక్ష్యం కారణంగా బద్వేల్ నియోజకవర్గంలో వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా ప్రకటించబడ్డారని ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా? అని వారు ప్రశ్నించారు. అందులో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భవిష్యత్తు రాజీ లేని పోరాటాలకు కార్యచరణ రూపొందిస్తున్నదని ఈ నియోజకవర్గ మహాసభ అందుకు వేదిక కాబోతున్నదని ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహా సభకు జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు సంగటి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్రాజు, జకరయ్య, అనిల్, రమణ మరియు నియోజకవర్గ నాయకులు రామరాజు విజయరావు బాబు నారాయణ జయపాల్ చంద్రపాల్ జయరామరాజు పాండు చంగల్ రాయుడు రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదు

రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాలు పాలకులు కార్పొరేట్ శక్తులకు చుట్టాలుగా మారి, ప్రజలపై అలవికాని విద్యుత్ భారాలు మోపుతుంటే, మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదని, ఆ దిశగా ప్రజలను చైతన్యపరుస్తామని వామపక్షాలు పిలుపునిచ్చాయి.

జూలై 17, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) తిరుపతి యశోదానగర్‌లోని వేమనవిజ్ఞాన కేంద్రంలో ప్రజా వేదిక ఆధ్వర్యంలో స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం అధ్యక్షతన గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ విద్యుత్ భారాలను అరికట్టడంలో జగన్‌చేతగాని వాడని, స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అని ఎన్నికల ముందు నారా లోకేష్ పిలుపునిచ్చారని, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత అదే విధానాలను మరింత వేగంగా అమలు చేయడం శోచనీయమన్నారు. స్మార్ట్‌మీటర్ల పేరుతో ప్రజలపై 8వేల కోట్ల పైగా భారాలు మోపుతుందన్నారు. సెల్‌ఫోన్ రీఛార్జి చేసే పద్ధతిలోనే ఇకపై స్మార్ట్ మీటర్లకూ విద్యుత్ రీఛార్జులు రానున్నాయని చెప్పారు. పీక్‌టైంలో విద్యుత్ ధర ఆటోమేటిక్‌గా రెట్టింపు అవుతుందన్నారు. బయట నుంచే స్మార్ట్‌మీటర్లను ఆపరేట్ చేసే పద్ధతి ఉండటం వల్ల ప్రజలకు మరింత ఇబ్బందులు తప్పవన్నారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని తప్పికొట్టేందుకు 15, 16 తేదీల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, 1722 తేదీల్లో పట్టణ, మండలస్థాయి సదస్సులు, 2329 తేదీల్లో ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ, 30 నుంచి ఆగస్టు 4 వరకు వీధి, కాలనీ సమావేశాలు, ప్రదర్శనలు, ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించేలా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌కు సెకీతో యూనిట్ రూ.2.40 చొప్పున జగన్ ఒప్పందం చేసుకోవడం ద్వారా భారీగా అవినీతి జరిగిందన్న కూటమి ప్రభుత్వం, అదే ఒప్పందాన్ని కొనసాగించడం దారుణమన్నారు. 2019లో యాక్సిస్ కంపెనీతో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం సరైనది కాదని గతంలో రద్దు చేస్తే, నేడు అదే కంపెనీతో చంద్రబాబు సూర్యరశ్మి ద్వారా తయారు చేసే విద్యుత్‌కు యూనిట్‌కు రూ.5.49 పైసలకు 25 ఏళ్లపాటు ఒప్పందం చేసుకోవడంపై మండిపడ్డారు. జగన్, బాబు ఒకే తానులో గుడ్డలేనని ఎద్దేవా చేశారు. స్మార్టుమీటర్లు సరఫరా చేసేది అదానీ కంపెనీ, దానికి సబ్ కాంట్రాక్టర్ షిరిడిసాయి కంపెనీలేనని అన్నారు. ఇది జగన్ బంధువుదని అన్నారు. ఈ కంపెనీనే ఎన్నికల సమయంలో టిడిపికి 40 కోట్లు, జనసేనకు రూ.10 కోట్లు డబ్బు సమకూర్చిందన్నారు. మరి జగన్‌కు ఎంతిచ్చిందో అర్థమవుతుందన్నారు. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ విజయనాంద్ ఈ కంపెనీ, చంద్రబాబు మధ్య సమన్వయకర్తగా వ్యవహరించి, డబ్బులు ఇచ్చేలా చేశాడన్నారు. దానికి కృతజ్ఞతగానే ఆయనకు సిఎస్ పదవి దక్కిందని విమర్శించారు. రెండు రోజుల క్రితం చంద్రబాబు తాజాగా ఇంధన్ సర్‌ఛార్జి పేరుతో ప్రజలకు రూ.840 కోట్ల భారానికి జీవో విడుదల చేశారన్నారు. ప్రభుత్వం జలవిద్యుత్ ఉత్పత్తి చేస్తే యూనిట్‌కు ఒక రూపాయికి ఇవ్వొచ్చని, ప్రభుత్వానికి చేతగాకపోతే వామపక్షాలు చేసి చూపిస్తాయన్నారు. సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి ఆర్.హరికృష్ణ మాట్లాడుతూ రూ.2500 కోట్లు అదాని ఇండియాలో లంచాలు ఇచ్చారని, అమెరికాలోకేసు నమోదైతే ఇక్కడ ఎలాంటి చర్యలు లేవన్నారు. అపుడు

స్మార్ట్‌మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చిన బాబు ఇపుడు వాటినే అమలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజా ఉద్యమాలు చేపట్టాలని, వామపక్షాల పోరాటం ద్వారా ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. మనకు జలవిద్యుత్ ఉత్పత్తి అధికంగా ఉన్నా, ఆ దిశగా ప్రభుత్వాలు ఎందుకు వెళ్లడం లేదో ప్రజలకు వివరించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రం ప్రస్తుతం చాలా ప్రమాదకర పరిస్థితుల్లో ఉందన్నారు. చంద్రబాబు వైఖరి పుట్టక నుంచే ప్రజలను మోసం చేయడంలో అగ్రగామిగా ఉన్నారని ధ్వజమెత్తారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మీ, సిఐటియు నగర అధ్యక్షులు టి.సుబ్రమణ్యం,సీఐటీయూ నగర కార్యదర్శి యస్ మాధవ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు పి.వెంకటరత్నం, నగర కార్యదర్శి లోకేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత, హాకర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుజ్జి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌డి.శ్రీనివాసులు,రాధాకృష్ణ, మల్లికార్జున్ రావు,డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి నాగభూషణం, మునిరాజా పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

పెచ్చులూడి పడిన ప్రభుత్వ ఆసుపత్రి పైకప్పు రోగులపై పడకపోవడం తో తప్పిన ప్రమాదం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న గర్భిణీలు ,ఇతర రోగులు శిథిల స్థితిలో ఉన్న భవనంలోనే చికిత్స ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని కొత్త భవనం

పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ : పొందూరు మండల కేంద్రం లో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పెను ప్రమాదం తప్పింది. శిథిల స్థితిలో ఉన్న భవనం కావడంతో భవనం పై కప్పు పెచ్చు పెచ్చు లుగా ఊడి పడింది. దీంతో ఒక్కసారిగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలు ,వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్న రోగులు ,వైద్య అధికారులు ,సిబ్బంది భయాందోళనకు గురి అయ్యారు. నిరంతరం ఆసుపత్రికి చాలా మంది వస్తూ చికిత్స పొందుతూ ఉన్న ఆసుపత్రిలో ఏ క్షణం పై కప్పు పెచ్చులూడుతుందో అని భయాందోళన చెందుతున్నారు.ఎక్కడికక్కడే పెచ్చు పెచ్చులుగా శిథిల స్థితిలో ఉన్న ఆసుపత్రిలో వైద్యం ఎలా చేయించుకోవాలని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలను కాపాడుకునేందుకు ఆసుపత్రికి వస్తే పై కప్పు మీద పడి ఆసుపత్రిలోనే ప్రాణాలను కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని వాపోతున్నారు. ఎన్నో ఏళ్లు క్రిందట నిర్మించిన భవనం కావడంతో ప్రత్యామ్నాయంగా గత ప్రభుత్వంలో ఆసుపత్రికి సమీపంలోనే నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. కానీ నూతన ఆసుపత్రి భవనం నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నప్పటికి ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో నూతన భవనం ప్రారంభోత్సవం చేపట్టి రోగులకు , వైద్యులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైపు ప్రజలు

ఆసక్తి కనబరుస్తున్న ఈ నేపథ్యంలో ఇలా జరగడం ప్రజలను ప్రభుత్వ వైద్య సేవలకు దూరం చేస్తుందని ,ఉన్నత అధికారులు ఈ విషయం పై దృష్టి పెట్టాలని వైద్య సిబ్బంది కోరుతున్నారు.

పారిశుద్ధ్యంలో బాపట్లకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

బాపట్ల జులై 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) అమరావతి రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్యంపై రూపొందించిన (సాస) నివేదికలో బాపట్ల జిల్లా 79 పర్సెంట్ సాధించి ముందు వరుసలో నిలిచిందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ ఇది అధికార యంత్రాంగం సిబ్బంది ప్రజల సమిష్టి కృషి ఫలితం. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న శుద్ధి కార్యక్రమాలు డోర్ టూ డోర్ కలెక్షన్ ప్రజల భాగస్వామ్యమే ఈ విజయానికి నిదర్శనం అన్నారు. పారిశుధ్యంలో జిల్లాను శతవిజయంతో నిలబెట్టేందుకు మరింత కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. శుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి తోడ్పడుతుందన్నారు. అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ హిత చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లాలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే

గుమ్మనూరు జయరాం గుంతకల్లు జూలై 17 (ప్రజా జ్యోతి): నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, మల్యాల గ్రామం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీడిపల్లి రిజర్వాయరుకు నీటిని విడుదల చేయడం జరిగినది.రూ . 696 కోట్లతో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ విస్తరణ పనులు నూరు రోజుల్లోనే పూర్తి చేయడం దీంతో కాలవ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. అలాగే ఫేజ్ 2 పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయ కట్టుకు నీళు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు.మంత్రి నిమ్మల రామానాయుడు మరియు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ మరియు గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఈ కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి అభినందనలు...

జూలై 17 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డిని ప్రణీత్ సన్ రేస్ ఇన్ కార్పొరేషన్ వ్యవస్థాపకులు నడవలూరు మధుసూదన్ రెడ్డి, దామినేడు పదవ వార్డు నెంబర్ రమేష్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డినీ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. మా శ్రేయోభిలాషి దివాకర్ రెడ్డి తుడా ఛైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందుతుందని మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.

వసతి గృహాల్లో విద్యా నాణ్యతపై కలెక్టర్ సమీక్ష

బాపట్ల జులై 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) విద్యార్థుల భవిష్యత్ మెరుగుపడేందుకు వసతి గృహాల్లో చదువు, వాతావరణం మెరుగుపడాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను స్వంత పిల్లలుగా భావించాలని, వారి సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. హాజరు, ఎఫ్ఆర్ఎస్ వివరాలు ప్రతిరోజూ కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని, సీసీ కెమెరాలను సంబంధిత అధికారుల ఫోన్లకు అనుసంధానించాలని తెలిపారు.వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వసతి గృహాన్ని తరచూ తనిఖీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వైద్యులు నెలలో రెండుసార్లు పరిశీలన చేయాలని సూచించారు. వసతి గృహాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఉండేలా చూడాలని తెలియజేశారు .ఈ సమీక్షలో ఎస్సీ, బీసీ, ఎస్టీ, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతనగూడెం, కమ్మరిగూడెం, ఇటుకలకోట గ్రామాలలో వా టర్ ట్యాంకులు భూమి పూజ నిర్వహించిన

సర్పంచ్ పొడుం పుష్ప

ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు

పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 17 పోలవరం మండలం నూతనగూడెం, కమ్మరిగూడెం, ఇటుకలకోట గ్రామాలలో నూతన వా టర్ ట్యాంకులు భూమి పూజ నిర్వహించిన పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం. శ్రీనివాసులు, సర్పంచ్ పొడుం. పుష్ప, జనసేన మండల అధ్యక్షులు గు నపర్తి. చిన్ని, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్,టౌన్ ప్రెసిడెంట్ పోతుల. శీను,బీజేపీ కరిబండి. నాగరాజు,జనసేన సీనియర్ నాయకులు కొణతల. ప్రసాద్, జనసేన వీర మహిళ స్వాతి, ఎస్ సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ పిల్లి. నాగరాజు, జల్లేపల్లి. నరసింహారావు, పొడుం. శ్యాం కుమార్, బండి. బాబీ, జల్లేపల్లి. సుబ్బారావు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యున్నత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్విమ్స్..

టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు..
స్విమ్స్ అభివృద్ధికి మల్టీ నేషనల్ కంపెనీలు ముందుకు రావాలి.. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

జూలై 17, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు స్విమ్స్ ను స్థాపించిన ఎన్ టి రామారావు ప్రారంభించారని, స్విమ్స్ దేశంలో అత్యుత్తమ వైద్య సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు చెప్పారు. ఇందుకోసం టీటీడీ అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని, ఏడాదికి రూ.140 కోట్లు అందిస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని చెప్పారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ సిమ్స్ కు 22 కోట్లు విలువ చేసి ఆధ్యాత్మిక వైద్య పరికరాలను విరాళంగా అందజేసింది. అత్యాధునిక ఎం.ఆర్.ఐ, సిటీ స్కానర్ లను టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ తదితరులు ప్రారంభించారు. అనంతరం టీటీడీ చైర్మన్ మీడియాతో మాట్లాడారు. పేదలకు మంచి వైద్యం అందించాలన్న సంకల్పంతో 1993 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్విమ్స్ హాస్పిటల్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత సిమ్స్ అభివృద్ధిపై టిటిడి పూర్వపు ఈవో ఐవి సుబ్బారావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఆయన అనుమతితో సిమ్స్ లో అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది నియామకం, అదేవిధంగా అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు, వసతుల కల్పనకు టిటిడి కృషి చేస్తుందని తెలియజేశారు.. ఇప్పటికే స్విమ్స్ అభివృద్ధి కోసం ఏటా 140 కోట్లు అందిస్తున్నామని సిమ్స్ తరపున అడిగిన ప్రతిదీ సమకూరుస్తున్నామని వివరించారు. పేద ప్రజలకు అతి తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద మనసుతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 22 కోట్లు విలువ చేసే వైద్య పరికరాలను స్విమ్స్ హాస్పిటల్ కు అందించడం గర్వంగా ఉందన్నారు. ఐఓసీని ఆదర్శంగా తీసుకుని మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలు స్విమ్స్ అభివృద్ధికి ముందుకు వస్తాయన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వైద్యం కోసం పేద ప్రజలు స్విమ్స్ హాస్పిటల్ కు వస్తున్నారని వారందరికీ ఇక్కడ వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తూ స్విమ్స్ హాస్పిటల్ పేరు ప్రఖ్యాతలను మరింత పెంచుతున్నారని కొనియాడారు. టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు అధ్యక్షతన పాలకమండలలో స్విమ్స్ హాస్పిటల్ భివృద్ధిపై చర్చించి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు...ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు ను, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి కుమార్ ను ఇతర వైద్యులను ఐఓసిఎల్ మార్కెటింగ్ హెడ్ సతీష్ సన్మానించారు. అదేవిధంగా స్విమ్స్ డైరెక్టర్ స్విమ్స్ నుంచి ఐఓసీ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ ఆర్) ముకేష్ రాజన్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, నరసింహులు ఐఓసీఎల్ ప్రతినిధులు దత్తాత్రేయ, బద్రినాథ్, ఇతర ప్రముఖులు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

నారాయణపురం ఆనకట్ట నుండి ప్రధాన కాలువలకు నీరు విడుదల

బూర్జ :జూలై 17 (ప్రజా జ్యోతి) మండలంలోని నారాయణపురం ఆనకట్ట ప్రాజెక్టు నుండి ఎడమ ,కుడి, ప్రధాన కాలువలకు నీరు విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుది ట ఈశ్వరరావు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ , టిడిపి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి సనపల డిల్లేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిల్లేశ్వరరావు మాట్లాడుతూ నారాయణపురం ఆనకట్ట ప్రాజెక్టు నుండి సాగునీరు ద్వారా చీమల వలస ,గుత్తావిల్లి ,నిమ్మ తొర్లాడ ,కొర్లకోట ,కొత్తవలస, తదితర గ్రామాల పంట భూములు సశ్యామలమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు పొట్నూరు కొండయ్య, గురుగుబిల్లి అప్పలనాయుడు ,తమ్మినేని అమర్నాథ్ ,శెట్టి రమణమూర్తి, ఏ ఈ .పి .రామ శివాజీ, ఈ ఈ సుధాకర్, గుండు రవి ,గుత్తావిల్లి సర్పంచ్ హనుమంతు గోపిమాస్టర్, కూటమి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

పి. ఏ.సి.ఎస్ ద్వారా రైతులకు కొత్తగా రుణాలు మంజూరు

రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
పి. ఏ.సి.ఎస్ ఆస్తులు అన్యాక్రాంతం చేస్తే ఉపేక్షించేది లేదు
ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ వందాన మురళీ

పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ : పొందూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా కొత్త రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ వందాన మురళీ,పి. . ఏ.సి.ఎస్ డైరెక్టర్లు కింజరాపు వెంకట రమణ , సత్యం తెలిపారు. మండల కేంద్రంలో స్థానిక పి. ఏ.సి.ఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులకు మరింత మేలు చేకూర్చేందుకు వ్యవసాయ సహకార పరపతి సంఘం చర్యలు చేపడుతుందని అన్నారు. ఇంతవరకు పి. ఏ.సి.ఎస్ రుణాలు పొందని రైతులు ఎవరైనా ఉంటే వారు నూతనంగా మంజూరైన రుణాలకు అర్హులని తెలిపారు. ఒక ఎకరాకు ఐదు లక్షల రూపాయలు చొప్పున 12 శాతం వడ్డీ తో పది లక్షల వరకు లాంగ్ టెర్మ్ లోన్ క్రింద రుణాలను పొందవచ్చునని తెలిపారు. వీటితో పాటు క్రాప్ లోన్ క్రింద 7 శాతం వడ్డీ తో ఎకరాకు యాభై వేల రూపాయల వరకు పొందవచ్చునని పేర్కొన్నారు. సొసైటీ ఆస్తులపై ఎవరి డేగ కన్ను పడిన ఉపేక్షించేది లేదన్నారు. పొందూరు ,లో లు గు , తండ్యాం , కనిమెట్ట , నందివాడ ,పిల్లల వలస గ్రామాలలో ఉన్న సొ సైటి ఆస్తులను ఆక్రమించాలని చూస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రుణాలు పొందాలన్న రైతులు ఎవరైనా ఉంటే ఆధార్ , వన్ బి తీసుకుని పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ పాపినాయుడిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి. ఏ .సి.ఎస్, సి.ఈ. ఓ వై పాపి నాయుడు , టీడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,మాజీ ఏ .ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మాజీ ఎంపీటీసీ తొలాపి పప్పల అప్పల నాయుడు ,సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందేలా వీఆర్వోలు, సర్వేయర్లు పనిచేయాలి

తాసిల్దార్ రమాదేవి

గుంతకల్లు జూలై 17 (ప్రజా జ్యోతి): కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా పనిచేయాలని తాసిల్దార్ రమాదేవి వీఆర్వోలకు, సచివాలయ సర్వేయర్లకు తాసిల్దార్ రమాదేవి సూచించా రు. ఈ సందర్భంగా గురువారం తాసిల్దార్ రమాదేవి వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని సకాలంలో ప్రజలకు అందేలాగా చర్యలు తీసుకోవాలని,ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలు పరిష్కరించడంలో కృషి చేయాలని వీఆర్వోలకు సచివాలయం సర్వేలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్ ఐ హరిప్రసాద్ మండల సర్వేయర్ మంజుల, వీఆర్వోలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాలో స్థిరమైన ఆక్వాకల్చర్ కు ప్రోత్సాహం

బాపట్ల జూలై 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల జిల్లాలో ఆక్వాకల్చర్ విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, స్థిరమైన ఆక్వా సాగును ప్రోత్సహించాలనే దిశగా జిల్లా స్థాయి కమిటీ రూపొందించిన ప్రతిపాదనలకు కలెక్టర్ జె. వెంకట మురళి ఆమోదం తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో మత్స్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం జిల్లాలో 17,603 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుండగా, మరింత విస్తీర్ణం పెంచేందుకు అనుకూలంగా ఉన్న భూములపై అధికారులు పునఃసర్వే నిర్వహించారు. అందులో 3,361 ఎకరాలు భవిష్యత్తులో ఆక్వాకల్చర్‌కు అనువుగా ఉంటాయని, ఇవి రైతుల స్వాంత పట్టా భూములేనని వెల్లడించారు.సారవంతమైన భూముల పరిరక్షణతో పాటు, లోతట్టు మరియు నీరు నిలిచే ప్రాంతాల్లోనే ఆక్వా సాగు ఉండేలా ఆక్వా జోనేషన్ ద్వారా నియంత్రణ ఉంటుందని అధికారులు వివరించారు. ఆక్వా జోన్లలో రవాణా, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని తెలిపారు.ఆక్వా విస్తీర్ణం పెరగడం ద్వారా ఉత్పత్తులు, విదేశీ మారకద్రవ్య సంపాదన పెరిగి, జిల్లాలో జీవనోపాధి అవకాశాలు మెరుగవుతాయని కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంచాలకులు శ్రీనివాస్ నాయక్, ఇతర అధికారులు, ఆక్వా రైతులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

పినకోటపంచాయతీ టి.డి.పి పార్టీ అధ్యక్షుడిగా రాజబాబు

అనంతగిరి మండలం. జూలై 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అనంతగిరి మండలం. పినకోటపంచాయతీ కేంద్రంలో గురువారం నాడు టి.డి.పి పార్టీ మండల అబ్జర్వర్ వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గ్రామపంచాయతీ కమిటీ ఎన్నికలు నిర్వహణ జరగగా పినకోట పంచాయితీ టిడిపి పార్టీ అధ్యక్షుడుగా దిరబోయిన రాజబాబు ఎన్నికైనట్లు అబ్జర్వర్ తెలిపారు. కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి భీమరాజు.మండల క్లస్టర్ ఇంచార్జి పాంగి సందీప్. జనరల్ కార్యదర్శి కొత్తపల్లి నానాజీ మండల నాయకులు గంగన్న.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్

గుంతకల్లు జులై 17 (ప్రజా జ్యోతి): హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ ఎన్ ఎస్ ఎస్) కాలువ మరియు 150 మోటర్ మరియు 240 మోటార్ల పనితీరును, ఫిల్టర్ బెడ్లను చెక్ చేసి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించిన గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ మరియు మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్, సుదర్శన్ ఏఈ.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ : పొందూరు మండలం కచేరివీధిలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధ తాళలేక చిరు వ్యాపారి ఎరిబోతు దుర్గారావు (28) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే దుర్గారావు చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈయన భార్య లక్ష్మీ. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు వేసుకుని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి తలుపులు తెరచి చూడగా ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు మృతదేహాన్ని తరలించారు. గురువారం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ సత్యన్నారాయణ తెలిపారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటలను పెంచే రైతులు మొక్కలను శ్రద్ధగా పెంచి లబ్ధి పొందాలని

ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు సూచించారు.

పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 17 పోలవరం మండలంలో ఇటుకలకోట , చేగొండు పల్లి, ప్రగడపల్లి, గడ్డపల్లి పలు పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం రైతులకు గురువారం పండ్ల జాతి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకం కార్యక్రమం ద్వారా రైతులకు పండ్ల జాతి మొక్కలను ఉచితంగా అందించి వాటి రక్షణకు నిధులు అందించడం జరుగుతుందన్నారు. మండలంలో గురువారం ఒక ఎకరానికి 70 మొక్కలు చొప్పున 120 ఎకరాలకు మామిడి, జీడి మామిడి 8,400 మొక్కలు రైతులకు అందించడం జరిగిందన్నారు. వాటి సంరక్షణకు మూడు సంవత్సరాలకు 90 వేల రూపాయలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మొక్కలను శ్రద్ధగా ఏపుగా పెంచి వాటి నుంచి సంవత్సరానికి వచ్చే 25 వేల నుంచి 30 వేల రూపాయలు ఆదాయాన్ని రైతులు పొందవచ్చు అన్నారు. ఎవరైనా పండ్ల తోటల పెంపకం పై ఆసక్తి ఉన్న ఐదు ఎకరాల లోపు రైతులు ఎన్ ఆర్ ఇ జి ఎస్ కార్యాలయంలో పనివేళలో సంప్రదించవలెనని ఆయన కోరారు.

యువతకు ఈవ్ టీజింగ్ పై అవగాహన

నందిగామ, జూలై 17 (ప్రజాజ్యోతి) మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి సమస్యలపై అవగాహన వుండాలని నందిగామ ఎస్సై అభిమన్యు పేర్కొన్నారు.నందిగామ సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో చైతన్య డిగ్రీ మహిళా కళాశాల నందు మహిళ భద్రత, శక్తి యాప్ వాడకంపై, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం గురువారం నిర్వహించారు. శక్తి యాప్ ఉపయోగాలు అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 112 లేదా శక్తి యాప్ ద్వారా సత్వరంగా పోలీసులను సంప్రదించగలిగే విధానం, లొకేషన్ ఆధారంగా స్పందన వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు.ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై చట్టపరమైన చర్యలు విద్యాసంస్థల పరిధిలో జరిగే వేధింపులకు పోలీసులు ఎలా స్పందిస్తారో, బాధితులు ఎలా ఫిర్యాదు చేయాలో వివరించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలు యువతను టార్గెట్ చేస్తూ పెరిగిపోతున్న మాదకద్రవ్య దుర్వినియోగం, శారీరకమానసిక నష్టాలు, భవిష్యత్తుపై దుష్ప్రభావాలు గురించి చక్కటి అవగాహన కల్పించారు. ఈగిల్ టీం కృషి పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, మద్యం దుకాణాల వద్ద నిఘా, అనుమానాస్పద వ్యక్తుల తనిఖీలు, యువతకు భద్రత కల్పించడంలో ఈగిల్ టీం చేసే ప్రత్యేక దౌత్యం వివరించారు. సైబర్ క్రైం అవగాహన సోషల్ మీడియా ద్వారా వేధింపులు, ఫేక్ ఐడీల ద్వారాచేసే మోసాలు, సైబర్ బలవంతకరణ (సైబర్ బ్లాక్ మెయిల్), వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు. సహాయ నంబర్లు ,పోలీసు సపోర్ట్ 100, 112, మరియు 1930హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యత, ఎప్పటికప్పుడు

ఉపయోగించగలిగే విధంగా వాటిని సేవ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొని, ప్రశ్నల ద్వారా చురుకుగా స్పందించారు. చివరగా, శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసి ఉపయోగించే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించి

రోడ్డు ప్రమాదంలో మరణించిన సావిల. శివ ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు

పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 17 వేలేరుపాడు మండలం రుద్రమ్మ కోట గ్రామానికి చెందిన ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు సావిల. సుభాష్ చంద్రబోస్ సోదరుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన నేడు వారి అమ్మమ్మ స్వగ్రామం దమ్మపేట మండలం మొద్దులగుడెం గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించిన పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం. శ్రీనివాసులు వారు వెంట రాష్ట్ర కార్యదర్శి శీలం. వెంకటేశ్వరరావు, బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి. సోంబాబు, ఉండవల్లి. సోమ. సుందరం, ఉండవల్లి. బాలానందం, పరిమి. రాంబాబు, గద్దె. అబ్బులు, గన్నిన. సురేంద్రనాథ్ చౌదరి, ముమ్మడవరపు. చింతయ్య, రమేష్, ఘంట. సతీష్, జీలుగుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి. సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం

కాకినాడ జులై 17 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెద్దమిరం, ప.గో.జిల్లా ఉండి నియోజకవర్గం పెద్దమిరం లోని నిర్మల ఫంక్షన్ హాల్ వద్ద గురువారం వైఎస్సార్సీపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. బాబు పాలన ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత, ఉభయగోదావరి ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్, మాజీ మంత్రి తణుకు ఇంచార్జ్ కానుమూరి నాగేశ్వరరావు, ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ పీవీఎల్ నరసింహరాజు అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలకంగా చర్చించబడిన ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు

స్వచ్ఛత నిత్యజీవితంలో భాగం కావాలి:

ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య

గుంతకల్లు జూలై 17 (ప్రజా జ్యోతి): స్వచ్ఛతను నిత్య జీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలని అప్పుడే మార్పు సాధ్యపడుతుందని శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎస్ కె పి) ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య అన్నారు. గురువారం స్థానిక కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని ఎస్ ఎ ఎస్ ఎ టీం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మయ్య ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో గల ప్లాస్టిక్ను పూర్తిస్థాయిలో ఏరి వేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాలు మరియు కళాశాల డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు కళాశాలలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ను వాడడం తగ్గించాలని తమ నివసిస్తున్న ప్రాంతంలో ప్లాస్టిక్ ను పూర్తిస్థా యిగా నిర్మూలించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ,ఎస్ ఏ ఎస్ ఏ కోఆర్డినేటర్ ఎన్ ఏ అల్తాఫ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

పేదరిక నిర్మూలనే పి-4 ప్రధాన లక్ష్యం

: ఎంపీడీవో బాబురావు

బాపట్ల జూలై 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) పి-4 పథకం ప్రధాన లక్ష్యం రాష్ట్రంలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించడమేనని బాపట్ల ఎంపీడీవో బి.బాబురావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మార్గదర్శకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో సుమారు నూటికి 20 శాతం మంది పేద ప్రజలు నివసిస్తున్నారని గుర్తించిన ప్రభుత్వం, వారిని ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా అభివృద్ధి చేసే దిశగా పి-4 పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. మార్గదర్శకులు వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ పథకంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వంతో పాటు పబ్లిక్, ప్రైవేట్ రంగాల సంస్థలు, సేవా మర్మగతులు, వ్యక్తులు కూడా

చురుకుగా పాల్గొనాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి. రామకృష్ణ, పరిపాలన అధికారి చక్రధర్, మండలంలోని అన్ని గ్రామాల మార్గదర్శకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదలను ఆర్థికంగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

నందిగామ,జూలై 17 (ప్రజాజ్యోతి) పేదలను అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే సౌమ్య కాకాని నగర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నాయకుల సమక్షంలో సీఎం సహాయ నిధి చెక్కులను 25 మంది లబ్ధిదారులకు 9,88,028 రూపాయల చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం నందిగామ నియోజకవర్గంలోని ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. సీఎం సహాయ నిధి పథకం ద్వారా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులకు వైద్యం, విద్య మరియు ఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం వంటిది. ఈ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోండి

ఆరోగ్యాన్ని కాపాడుకోండి వైద్యాధికారి వినయ్ కుమార్

బద్వేల్ జులై 17 (ప్రజా జ్యోతి న్యూస్) గురువారం నాడు బద్వేల్ మండలంలోని నంది పల్లెలో జాతీయ డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగాతొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. బయట కూల్ డ్రింక్స్ తీసుకోరాదని, మజ్జిగ, టెంకాయ నీళ్లు, చిక్కీలు, పాలు గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, పదార్థాలను తీసుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, లాంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమకాటు ప్రమాదమైనదని దోమలను అంతమొందించడమే పరిష్కారం అన్నారు. సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ, జ్వరాలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు కావాలని ఇంటి వద్ద కాన్పులు అయితే ప్రమాదకరమన్నారు. అత్యవసర సమయములలో 108 ను ఉపయోగించుకొని ఆసుపత్రులకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, సిహెచ్ఓ జోష్నా, ఏఎన్ఎంలు నాగమ్మ, రాములమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయాలి

వైసిపి శ్రేణులు ప్రతి ఒక్కరికి ఆహ్వానం
వైసీపీ మండల కన్వీనర్ పిల్లి నాగన్న పిలుపు
ప్రజాక్షేత్రంలో ప్రభుత్వం వైఫల్యాలపై పోరాటానికి
'సిద్ధం' అవుతున్న వైసిపి శ్రేణులు
తూర్పుపాలెం పార్టీ కార్యాలయమే వేదిక

ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు జులై - 17 : వైసిపి అధినేత, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మాజీ మంత్రి వైసిపి ఆచంట నియోజకవర్గం కన్వీనర్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్న బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ ఆచంట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్న గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 'బాబు షూరిటీ.. (జాబు)పథకం గ్యారెంటీ అంటూ అసత్య ప్రచారం చేపట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఈ క్రమంలో బాబు పాలన ప్రారంభమై ఏడాది దాటినా పథకాల్లో అమలుకు నోచుకోలేదు. ప్రజల పక్షంగా ప్రజా పోరాటమే ధ్యేయంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి ఆచంట నియోజకవర్గ కన్వీనర్ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు తూర్పుపాలెం వైసిపి కార్యాలయంలో శ్రీరంగనాథరాజు అధ్యక్షతన జరిగే 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ" నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని వైసిపి పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్న విజ్ఞప్తి చేశారు. పథకాల అమలులో విఫలమైన ప్రభుత్వాన్ని ఎండకట్టేందుకు నిర్వహించే కార్యక్రమంపై కార్యచరణగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

వైఎస్ఆర్సీపీ నాయకులపై అక్రమ కేసులు తొలగించాలి:

ఎస్పీకి మేరుగ నాగార్జున వినతి

బాపట్ల జులై 17(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల జిల్లాలో వైఎస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలపై పోలీస్ శాఖ అక్రమ కేసులు నమోదు చేస్తుండటం తీవ్రంగా నిరసనకు గురవుతుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో బుధవారం జిల్లా ఇన్‌చార్జ్‌లతో కలిసి ఎస్పీ తుషార్ డూడిని కలిసిన ఆయన, తక్షణమే ఈ అంశాలను పరిశీలించి న్యాయమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,స్థానిక శాసన సభ్యుల ఒత్తిడికి లోనై పోలీసులు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై అవాస్తవ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి హానికరం. ఇది రాజకీయ దురుద్దేశంతో కూడిన చర్య. ఈ కేసులన్నింటినీ సమగ్రంగా విచారించి, బాధితులకు న్యాయం చేయాలి,అని మేరుగ నాగార్జున పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలను బెదిరించే కుట్రలుగా ఈ కేసులు తయారవుతున్నాయని, వాటిని భరించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రజల మద్దతుతో బలపడిన వైఎస్ఆర్సీపీని ఈ విధమైన అణిచివేతలతో ఆపలేరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోన రఘుపతి, పర్చూకిమిడి ఇన్‌చార్జ్ ఈవూరి గణేష్, బాపట్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్ బాబు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com